నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

ఆదివారం 10 డిసెంబర్ 2023 | SUNDAY, DECEMBER 10, 2023 | MEDAK | పేజీలు : 8 PAGES

# దైవసాక్షిగా..

- అసెంబ్లీలో ప్రమాణం చేసిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు
- కొలువుదీరిన మూడో శాసనసభ
- ఏడోసారి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తన్నీరు హరీశ్‌రావు
- మెదక్, నర్సాపూర్, నారాయణఖేడ్, పటాన్‌చెరు, జహీరాబాద్, సంగారెడ్డి, హుస్నాబాద్, అందోల్ ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం

8




ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేస్తున్న తన్నీరు హరీశ్‌రావు

**రాష్ట్రంలో మూడో శాసనసభ కొలువుదీరింది.** అసెంబ్లీలో శనివారం ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయించారు. ఏడో సారి సిద్దిపేట ఎమ్మెల్యేగా తన్నీరు హరీశ్‌రావు ప్రమాణ స్వీకారం చేశారు. సంగారెడ్డి ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్, నర్సాపూర్ ఎమ్మెల్యేగా సునీతా లక్ష్మారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా పట్లోళ్ల సంజీవరెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యేగా గూడెం మహిపాల్‌రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యేగా కొనింటి మాణిక్‌రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యేగా పొన్నం ప్రభాకర్, అందోల్ ఎమ్మెల్యేగా దామోదర రాజనర్సింహా, మెదక్ ఎమ్మెల్యేగా మైనంపల్లి రోహిత్ ప్రమాణస్వీకారం చేశారు.

- ఉమ్మడి మెదక్ జిల్లా నెట్‌వర్క్, డిసెంబర్ 9




సంగారెడ్డిలో మహాలక్ష్మి పథకాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ శరత్, చిత్రంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎస్తేర్ ప్రభులత



మెదక్ ఆర్టీసీ బస్సులో మహాలక్ష్మి పాస్‌లను చూపుతూ ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలు

# ఉచిత ప్రయాణం.. షురూ

**ఉమ్మడి జిల్లాలో ప్రారంభమైన మహాలక్ష్మి పథకం**

- ఆయా జిల్లాల్లో ప్రారంభించిన కలెక్టర్లు
- ఎనిమిది ఆర్టీసీ డిపోలకు అందిన ఆదేశాలు
- ఏదైనా గుర్తింపుకార్డుతో మహిళలు ప్రయాణించే అవకాశం
- మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో 101 పల్లె వెలుగు, 207 ఎక్స్‌ప్రెస్ బస్సులు
- ఎనిమిది డిపోల పరిధిలో మొత్తం 308 బస్సులు సిద్ధం
- త్వరలో పూర్తిస్థాయి మార్గదర్శకాలు
- ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎస్తేర్ ప్రభులత

-లోపలి పేజీల్లో..

సంగారెడ్డిలో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సు




**ఉమ్మడి మెదక్ జిల్లాలో** శనివారం మహాలక్ష్మి పథకాన్ని కలెక్టర్లు ప్రారంభించారు. ఇక ఆర్టీసీ పల్లెవెలుగు,ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. బస్సుల్లో ప్రయాణించే మహిళలు తప్పనిసరిగా ఆధార్, ఓటర్ కార్డు తదితర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీచేసిన ఏదో ఒక గుర్తింపు కార్డు చూపాల్సి ఉంటుంది. సంగారెడ్డిలో కలెక్టర్ శరత్, మెదక్‌లో కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, సిద్దిపేటలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలోని ఎనిమిది డిపోల పరిధిలో మొత్తం 308 బస్సులు ఏర్పాటు చేశారు. 101 పల్లె వెలుగు బస్సులు, 207 ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు జీరోఫేర్ టికెట్‌తో ఉచితంగా ప్రయాణించవచ్చు. మహాలక్ష్మి పథకం అమలుకు సంబంధించి పూర్తిస్థాయి మార్గదర్శకాలు ప్రభుత్వం నుంచి త్వరలో వచ్చే అవకాశం ఉందని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎస్తేర్ ప్రభులత తెలిపారు. - సంగారెడ్డి/ మెదక్ (నమస్తే తెలంగాణ)/ సిద్దిపేట టౌన్, డిసెంబర్ 9

# మహిళా ఎమ్మెల్యేకు ఇచ్చే గౌరవం ఇదేనా..?

- నర్సాపూర్ ఎమ్మెల్యేను ఆహ్వానించకుండానే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు
- ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థితో ప్రారంభోత్సవమా..!?
- ప్రొటోకాల్ పాటించని ఆర్టీసీ అధికారులు

- ఓటెయ్యలేదనే కక్షతో మురళీయాదవ్ ఇండ్లు కూల్చేపించాడు
- ఆయన స్క్రాప్ అవినీతిపై కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తాం
- విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు

8

# అభిమాన నేత కోసం..

- గులాబీ అధినేత కేసీఆర్ కోలుకోవాలని పూజలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు
- మసీదులు, చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు
- శస్త్రచికిత్స విజయవంతం కావడంతో ఊపిరిపీల్చుకున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

-లోపలి పేజీల్లో..



సిద్దిపేట వేంకటేశ్వరాలయంలో పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ యువజన, విద్యార్థి విభాగం నాయకులు

**తమ అభిమాన నాయకుడు,** గులాబీ అధినేత కేసీఆర్ కోలుకోవాలని శనివారం ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్‌ఎస్ నేతలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మసీదుల్లో ముస్లింలు, చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. కేసీఆర్‌కు శస్త్రచికిత్స విజయవంతం కావడంపై గులాబీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు ఇష్టదైవమైన నంగునూరు మండలంలోని కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. కేసీఆర్ ఆరోగ్యం మెరుగుపడాలని దేవుడికి మొక్కుకున్నారు.

- ఉమ్మడి మెదక్ జిల్లా నెట్‌వర్క్, డిసెంబర్ 9